## అవాంతరాలు ఎన్ని వచ్చినా కూటమి గెలుపు ఖాయం

రైల్వే కోడూరు మే 8 ప్రభాతవార్త..



మొక్క ,విశ్వనాథ నాయుడు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కి ఎన్ని అవాంతరాలైన ఉమ్మడి అభ్యర్థి విజయవంతంగా గెలిపించుకుంటామని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒక్కరూపానంద రెడ్డి ,మాజీ టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాథ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వాళ్లు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో అన్ని వర్గాలు ఉమ్మడి అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నరు ఆని వారు పేర్కొన్నారు .ఐదు మండలాలలో ఎక్కడికి వెళ్లినా తెలుగుదేశం పార్టీకే జనసేనకు బిజెపికి సంపూర్ణ మత్తదు తెలుపుతున్నారని వారు అన్నారు .దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో నార చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ లా నాయకత్వం బాగా పనిచేస్తున్నదని అభివృద్ధికి కంకణం కట్టే విధంగా ఓటర్లు సహకరిస్తారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు, రమణ, వెంకటేశ్వరరాజు , తిప్పన రాజశేఖర్, రమేష్, జగత్ పతి, రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### ఇన్‌కంట్యాక్స్ అధికారులు కొర్లకుంటలో

## రూ.1.20కోట్లు స్వాధీనం

ఓబులవారిపల్లె, మే 8, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి ఇటీవల రూ.1.20 కోట్లు బ్యాంకు నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కస్టమ్స్ అధికారులు విచారణలో ఇన్‌కం ట్యాక్స్ అధికారులు కొర్లకుంట గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి నివాసం ఉంటున్న ఇంట్లో దాడులు చేసి రూ.1.20 కోట్లు స్వాధీనం చేసుకొని ఎన్నికల సమయంలో ఎందుకు ఇంత పెద్ద మొత్తం నగదును డ్రా చేశారని ఈ నగదు ఎందుకు తీశారనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు డ్రా చేయించారా అనే ఆరోపణలు, అనుమానాలున్నట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం నగదును మిషన్ ద్వారా ఎంపిక చేసి ఆ విషయాలు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. ఏది ఏమైనా రైల్వేకోడూరు నియోజకవర్గంలో నగదు పట్టు బడడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ నగదు స్వాధీనం వివరాలు తెలియాల్సి ఉంది.

=========

# రౌడీల రాజ్యం వైఎస్సార్ పార్టీ



- రౌడీల రాజ్యం వైఎస్సార్ పార్టీ
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ వస్తేనే అభివృద్ధి వేగవంతం
- మాఫియా వైఎస్సార్ పార్టీ ఆగడాలు అరికట్టాలంటే ఎన్డీయే ప్రభుత్వం రావాలి
- వైఎస్సార్ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయారు
- కలికిరి సభలో ప్రధాని నరేంద్రమోడీ

పీలేరు, మే 08 ప్రభాతవార్తః

పీలేరు నియోజకవర్గంలోని కలికిరి లో బుధవారం ఎన్నికల ప్రచారం నిమిత్తం బహిరంగ సభలో భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ భారతదేశంలో మరోసారి 400 సీట్లుకు పైగా భారతీయ జనతాపార్టీ ఏర్పాటుచేస్తుందని అదేవిధంగా ఆంద్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాన్ని అణగదొక్కాలంటే ఎన్డీయే కూటమిని



బలపరచాలని వైఎస్సార్ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయి పేద ప్రజల రక్తం పీల్చుకు తింటున్నారని, రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా అభివద్ధి శూన్యం అని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రజల కళలు సహకారం చేసేందుకు సులభతరం అవుతుందని కలికిరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లారి రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ రాయలసీమ రైతులు రాష్ట్రానికి వెన్నుముఖ లాంటివారని రాయలసీమలోనే ఎంతోమంది ముఖ్యమంత్రులుగా కూడా పనిచేసిన చరిత్ర ఉందని, రాయలసీమలో ముఖ్యంగా టమోటా గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలను నిల్వచేయలేక నష్టపోతున్నారని వాటిని దష్టిలో ఉంచుకుని పార్టీ ఏర్పడిన అనంతరం స్టోరేజీ కోసం గిడ్డంగులు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. తిరుపతి వెంకన్నస్వామి సన్నిధిలో గతంలో కూడా ఎన్నో సార్లు వచ్చి స్వామి ఆశీస్సులు పొందానని అటువంటి వెంకటేశ్వరస్వామి రాయలసీమలో వెలసి ఉండటం రాయలసీమ ప్రజలు చేసుకున్న అధష్టమని ఆయన కొనియాడారు. మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడటం ఖాయమని దేశంలోనే ఆదర్శ వంతమైనరాష్ట్రంగా ఆంధ్రప్రదేశానికి బీజేపీ ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆయన భరోసా కల్పించారు. -అభివద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహకరించడం లేదుః ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నో రకాలుగా అభివద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ప్రస్తుత అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహకారం అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ ప్రభుత్వ నినాదం పేద ప్రజలకు ఇంటింటికి కుళాయి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి ఇతర దేశాలలో ఉన్న ఎన్నారైలకు సహకారం అందించడం మోదీ సర్కార్ ఆశయమని ప్రధాని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను భారతదేశంలో గుర్తించి రెండు సార్లు ఇంటికి పంపించారని పేద ప్రజల కోసం ఎన్‌డీఏ ప్రభుత్వం పరిశ్రమలను అభివద్ధి చేసి కడప- బెంగుళూరు రైల్వే లైనులను బెంగుళూరు-తిరుపతి, నాలుగు, ఆరు రోడ్లకు నిధులు మంజూరుచేసి పనులు సైతం వేగవంతం అవుతుండటంతో ఇక్కడ ప్రజలు ఎన్‌డీఏ కూటమికి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దక్షిణాధి రాష్ట్రాలలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుల్లెట్ ట్రైన్ ప్రయాణించేందుకు నిధులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ప్రకటించారు. కడప స్టీలు ఫ్యాక్టరీతో పాటు మరెన్ని ఫ్యాక్టరీలను ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేయడంలో ముందు ఉంటామని ఆయన తెలిపారు. -రౌడీల రాజ్యం పోవాలంటే ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావాలిఃఆంధ్రప్రదేశ్‌లో రౌడీల




రాజ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలంటే మరోసారి ఎన్‌డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమర్థవంతుడు పరిపాలనాధ్యక్షులు మచ్చలేని వ్యక్తిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎన్‌డీఏ కూటమిలో రాజంపేట పరిధిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో కేంద్ర, రాష్ట్ర అధికారులు, మాజీ మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాన్, నాగబాబు, ఎంపీ అభ్యర్థులు తిరుపతి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు , రాజంపేట అభ్యర్థి నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డి లతో పాటు రాజంపేట , తిరుపతి, చిత్తూరు ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు . అధిక సంఖ్యలో తెదేపా, బాజాపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

)

## గాలివీడులో కదం తొక్కిన టిడిపి



### బాబు మోసపూరిత మాటలు నమ్మకండి

**- అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి మళ్లీ జగన్‌ను ఆశీర్వదించండి**
**- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా**



కడప కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త: జగన్ పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల ఆశీస్సుల కోసం ఇచ్చామని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం నిర్ణయించే ఎన్నికలు మరో 6 రోజుల్లో జరగనున్నాయని జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొనసాగుతున్న పథకాలతో పాటు మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే పేదవారికి ఒక్క మంచి పథకం కూడా గుర్తుకు రాదన్నారు. పేదల ఖాతాల్లోకి ఒక్క రూపాయి బాబు వేయలేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏకంగా 130 సార్లు బటన్ నొక్కి రూ.2.70 లక్షల కోట్లు నేరుగా లంచాలు, వివక్ష లేకుండా అందించారని కొనియాడారు. ఇప్పటికే కొనసాగుతున్న బడ్జెట్ కేటాయించిన పథకాలను టీడీపీ నేతలు అడ్డుకున్నారని విమర్శించారు.

# ఒక్క అవకాశం ఇవ్వడండి

### -టీడీపీ అభ్యర్థి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి

రాయచోటి రూరల్, మే 08, ప్రభాతవార్త:

ఈ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్క అవకాశం ఇవ్వాలని టీడీపీ అభ్యర్థి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రజలను అభ్యర్థిస్తున్నారు. రాయచోటి ప్రజలు మండిపల్లి కుటుంబాన్ని ఎన్నో యేండ్లుగా ఆధరిస్తున్నారు. ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన తరువాత రామ్‌ప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి నారాయణరెడ్డి రెండు పర్యాయాలు శాసన సభ్యుడుగా విజయం సాధించారు. 2004 రాముడి సోదరి శ్రీలత స్వల్ప ఓట్లతో ఓటమీ పాలయ్యారు. ఈ క్రమంలో రాజకీయ ఆరంగ్రేట్రం గావించిన రామ్‌ప్రసాద్‌రెడ్డి తండ్రి, సోదరుడి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. మండిపల్లి కుటుంబానికి రాయచోటి ముస్లిం మైనార్టీలు అండగా నిలిచారు. ప్రస్తుతం టీడీపీకి ప్రజల్లో ఆదరణ ఘనంగా లభిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామ్ ప్రసాద్‌రెడ్డి, ఆయన సోదరుడు లక్ష్మణ్‌రెడ్డి సతీమణి హరితమ్మ ఇతర కుటుంబ సభ్యులు ఆయన గెలుపుకోసం జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు, మరో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఈయన గెలుపుకోసం తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. వైసీపీకి నాలుగు సార్లు సహకరించిన ప్రజలు ఈ సారి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.



## వైసిపికి ప్రజలు బ్రహ్మరథం: ఎమ్మెల్యే కొరముట్ల.

రైల్వే కోడూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త...

రైల్వే కోడూరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు బుధవారం రైల్వేకోడూరు మండలంలోని మాధవరం పోడు హరిజనవాడ అరుంధతివాడ రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు నీరాజనాలు కురిపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సందర్భంలో పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలు విస్తృతంగా వైసిపికి పట్టం కట్టే పరిస్థితిలో మెండుగా ఉన్నాయని, ఆయన అన్నారు. మాధవరం పోడు ఊర్లో ప్రతిపక్షం ఎన్నో తీపి కబుర్లు చెబుతున్న ప్రజలు తమవైపే మగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి సర్పంచ్ మల్లు రాజారెడ్డి కృష్ణారెడ్డి ,అనిల్ సర్పంచ్లు దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్ రాజు, ఆనాల చెంగల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను ప్రజాప్రతినిధులను పూలమాలలతో ముంచెత్తారు.



## తంబళ్ళపల్లెలో టీడీపీకి ఎదురుగాలి

### -పెద్దిరెడ్డికి కోవర్టుగా జయచంద్రారెడ్డికి ముద్ర-మాజీ ఎమ్మెల్యేలకు మొండి చెయ్యి

ప్రభాతవార్త మదనపల్లె

తంబళ్ళపల్లెలో తెలుగుదేశం పార్టీకి ఎదరుగాలీ వేస్తోంది. ఇక్కడి నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తోన్న దాసరిపల్లె జయచంద్రారెడ్డికి మంత్రి పెద్దిరెడ్డికి ఆధి నుండి కోవర్టుగా ఉన్నాడనేది ప్రచారంలో ఉంది. అందువల్లనే ఈయన అభ్యర్థిత్వాన్ని రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి చివరి వరకు వ్యతిరేకించారు. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే జయచంద్రారడ్డి పేరును ప్రకటించినప్పటికి నామినేషన్ చివరిరోజు వరకు ఈయన పోటీపై హై డ్రామ నడిచింది. దీంతో ఒక దశలో ఆయన ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఈయనకు ఎలాగైన పోటీ నుండి తప్పించి మరో నేతకు ఇప్పించాలని మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ప్రయత్నించినట్లు సమాచారం. కొన్ని రాజకీయ సమీకరణలో భాగంగా తప్పని సరి పరిస్థితుల్లో పోటీలో నిలవాల్సి వచ్చింది. మాజీ ఎమ్మెల్యేలు శంకర్‌యాదవ్, లక్ష్మీదేవమ్మలు టికెట్ కోసం ప్రయత్నించారు. టికెట్ దక్కక పోవడంతో పార్టీకి వారు ఎంత మాత్రం పని చేస్తారన్నది కూడా అనుమానాస్పదంగా మారింది. కేవలం మొరుసు కాపు ఓట్లపైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రచారంలో కూడా వెనకబడ్డారు. ఎంపి సీటు బీజేపీకి కేటాయించడంతో మైనార్టీ ఓట్లకు గండిపడే అవకాశాలు ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డిద్వారకనాథరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. అన్ని హంగులు ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని నిలువరించడం అంత సులభం కాదు.

# ముమ్మరంగా అంజలి ప్రచారం



పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త: మండలంలోని ద్వారకానగర్ గ్రామంలో బుధవారం తెదేపా నాయకురాలు అంజలి, నాగమల్లారెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే పుత్తా చైతన్యరెడ్డిని గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సీకే దిన్నెలో పుత్తాకు ఘన స్వాగతం..

కడప, మే 8, ప్రభాతవార్త:

మండలంలోని సి.కె.దిన్నెలో బుధవారం అశేష జనవాహిని మధ్య భారీ బహిరంగ సభ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కృష్ణచైతన్యరెడ్డికి తెదేపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేసి చంద్రన్న ప్రభుత్వానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలాంటి గొడవలకు తావివ్వరాదు

### - ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్



ప్రొద్దుటూరు క్రైం, మే 8, ప్రభాతవార్త:

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారాలు నిర్వహిస్తున్న రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రశాంత వాతావరణంలో తమ ప్రచారాలు నిర్వహించుకోవాలని ఎలాంటి గొడవలకు తావివ్వరాదని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా సమస్య ఉన్నా దిగువ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఎస్‌డీపీవో 9121100585, వన్‌టౌన్ సీఐ 9121100586, టుటౌన్ సీఐ 9121100590, అర్బన్ సీఐ 9121100589, రూరల్ సీఐ 9121100597 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్

ప్రొద్దుటూరు క్రైం, మే 8, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు త్రీ



టౌన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణంలోని భగత్‌సింగ్ నగర్, వైఎంఆర్ కాలనీ, ఆచార్ల కాలనీ, శ్రీరాములపురం, లింగారెడ్డికొట్టాల, రామ్‌నగర్, టీబీ రోడ్డు రహదారుల్లో బుధవారంకేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలు పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులను

## అత్యధిక మెజార్టీతో గెలిపించండి



రాయచోటి గ్రామీణ, మే 8, ప్రభాతవార్త: ఈనెల 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పెనుమాదు ప్రదీప్, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా కోటపాటి సుబ్బమ్మలు బరిలో ఉన్నారని జిల్లా ప్రజలు వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందర్‌రామరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పట్టణంలోని పీసీఆర్ గ్రాండ్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. 13న జరగనున్న ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థి ప్రదీప్ 16వ నంబరు పండ్ల బుట్టపై, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ 3వ నంబరఉ సింహం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, పార్లమెంటు అభ్యర్థి పెనుమాదు ప్రదీప్, రాజంఎపేట అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ, ఫార్వర్డ్ బాక్స్ పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ హరిత, నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

### అకాలవర్షానికి

# అరటి పంట నష్టం

రైల్వే కోడూరు మే 8 ప్రభాతవార్త...

గత రాత్రి ఉన్నఫలంగా కురిసిన వర్షానికి మండలంలోని రైల్వేకోడూరు మండలంలోని ఉప్పరపల్లిలో వెంకట్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన అరటిపంట పూర్తిస్థాయిలో నేలమట్టం అయిందని రైతులు తెలిపారు .ముఖ్యంగా ఒక్కసారిగా పెనుగాలులతో క్రింద పడడంతో రైతు తెచ్చుకున్న అప్పులు రెట్టింపుగా అవుతాయని రైతు విలపించారు. అదే విధంగా పడిపోయిన పంట నష్టాన్ని అన్నమయ్య జిల్లా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పరిశీలించి సంబంధిత వ్యవసాయ అధికారులకు పంట నష్ట అంచనా వేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

## అకాల వర్షాలతో జిల్లాలో 6.43 కోట్ల పంట నష్టం

## 675 ఎకరాలలో దెబ్బతిన్న పండ్ల తోటలు

రాజంపేట అర్బన్ , మే 8 ప్రభాతవార్త

అకాల వర్షాలతో అన్నదాతలు కుదేలయ్యారు. ఆరుగాలం కష్టం ఆవిరైపోయింది. ఈదురు గాలులు, వడగండ్ల వర్షం అన్నదాతలను అప్పుల ఊబిలోకి నెట్టింది. ప్రాథమిక అంచనా మేరకు అన్నమయ్య జిల్లాలో 675 ఎకరాల్లో సాగుచేసిన అరటి బొప్పాయి టమోటా పంటలకు నష్టం వాటిల్లింది. సుమారు 6.43 కోట్ల విలువైన పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపామని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు 'వార్త'కు తెలిపారు. రాజంపేట ,పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు, మదనపల్లె ప్రాంతాలలో పళ్ళతోటలకు నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు జిల్లాలో జిల్లాలో బి.కొత్తకోట 80 మిల్లీమీటర్లు, మదనపల్లె 72 రామసముద్ర%శీ% 40.2,సుండుపల్లె 40.2, రాయచోటి 29, రామాపురం 60.2, వీరబల్లె 55.2, నందలూరు 23.4 ,పెనగలూరు 32, చిట్వేలు 21, రాజంపేట 48.6,, పుల్లంపేట 38, ఓబులవారిపల్లె 26.8, కోడూరు 50.2, ములకలచెరువు 49.4, పెద్దమండెం 39.2, కూరబలకోట 20.6, పెద్ద తిమ్మసముద్రం 32.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.



# శ్రీకాంత్‌రెడ్డిని గెలిపిచండి



రాయచోటి గ్రామీణ, మే 8, ప్రభాతవార్త:

ఈ రాష్ట్రానికిఎంతో అభివృద్ధి, సంక్షేమం అందించిన ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని అన్నమయ్య జిల్లా వైకాపా అధికార ప్రతినిది ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డినిఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## తెదేపాలో పలు కుటుంబాలు చేరిక



రామాపురం, మే 8, ప్రభాతవార్త:

మండలంలోని గువ్వల చెరువుకు చెందిన మల్లికె శ్రీనివాసులు, ప్రతాప్, గంగయ్య, రమేష్‌బాబు, కుమార్, రవి, శంకరయ్య వారి అనుచరుల ఆధ్వర్యంలో పలు కుటుంబాలు వైసీపీ నుంచి తెదేపాలో బుధవారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి, మాజజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. మల్లికే శ్రీనివాసులు స్వగృహంలో ఆయ విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తెదేపా గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని, ఉమ్మడి బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజాంర్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి, రేఖం బ్రదర్స్ ఆంజనేయులు, శివ, పెద్దరాజా, తిమ్మారెడ్డి, కృష్ణయ్య, అజం బాషా, సుబహాన్, జమ్రత్, దర్బార్ బాషా, మహ్మద్ అలీ, చిట్టిరెడ్డి, రాజా నాయక్, జయ, బండారు సుబ్బయ్య, పఠాన్, జాఫర్ ఖాన్, వినోద్, టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీకి ఏపీఎమ్మార్పీఎస్ మద్దతు



పులివెందుల రూరల్, మే 8, ప్రభాతవార్త ః

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులైన వైఎస్ జగన్మఓహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఏపీఎమ్మార్పీఎస్ మద్దతుగా నిలుస్తుందని, కడప జిల్లాలోని మాదిగలందరు వీరికి అండగ నిలవాలని అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ అన్నారు. పులివెందులలోని వైఎస్ పాల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం సబాధ్యక్షులు ఆర్.కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండువీరయ్యమాదిగ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల వర్గాలకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో అధికారం వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాదిగ ఉప కులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా, వర్గీకరణను పక్కదారి పట్టించడానికి మరో కమిటి పేరుతో ప్రధాని నరేంద్రమోదీ వర్గీకరణను కాలయాపన చేయడానికి చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఏపీఎమ్మార్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

### ఉదయం 11 అయినా సచివాలయంలో ఒక్కరే హాజరు

### సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

# ఇక్కట్లలో గ్రామ ప్రజలు





వీరబల్లి, మే08,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సర్వీసులు ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి ఉద్యోగులను నియమిస్తే సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారు. మండలంలోని గడికోట సచివాలయంను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ప్రభాతవార్త సందర్శించగా కేవలం ఏయన్‌యం జ్యోతి మాత్రమే హాజరైయ్యారు. మిగతా సిబ్బంది గురించి ఆమెను అడుగగా తనకు తెలియదని తెలిపారు. పంచాయితీ సెక్రటరీ ఎందుకు రాలేదని అడుగగా వస్తారు అని సమాదానం చెప్పారు. ప్రజలకు పనులు చేయాల్సిన సచివాలయ సిబ్బంది ఇలా సమయపాలన పాటించక పోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని ప్రజలు తెలిపారు. ఈ సమస్య పై మండల అధికారులు, పై అధికారులు స్పందించి సచివాలయ సిబ్బందిని సమయపాలన లేకుండా చూడాలని ప్రజలు తెలుపుతున్నారు. అనంతరం భూ రీసర్వేపై అక్కడ హాజరైన మండల సర్వేయర్లు ఉదయం 11 అయినా పీల్డుకు వెళ్లకకుండా కబుర్లతో కాలక్షేపం చేయడం విశేషం

## ప్రమాదవశాత్తు చెట్టు తొలగిస్తూ కిందపడి ఖైదీ మృతి

కడప క్రైం, మే 8, ప్రభాతవార్త:

నగరంలోని జిల్లా కేంద్ర కారాగారంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నరుంచి కింద పడి రంగయ్య అలియాస్‌పూజారి అనే శిక్ష ఖైదీ మృతి చెందాడు. ఈ ఘటనకకు సంబంధించి కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి జోహర్‌బాబు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన రంగయ్య 2019లో ఓ మహిళను హత్య చేసిన కేసులో అనంతపురం జిల్లా కోర్టులో ఇతనికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. అప్పటి నుంచి కడప కేంద్ర కాగారంలో శిక్ష ఖైదీగా ఉన్నాడు. అయితే ఇతను కేంద్ర కాగార పరిసర ప్రాంతాలోని డెయిరీ యూనిట్‌లో పనిచేస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డెయిరీ యూనిట్‌లో ఓ చెట్టు విరిగి పశువుల రేకుల షెడ్డుపై పడడంతో రంగయ్య మరికొంత మంది చెట్టును తొలగించేందుకు బుధవారం ఉదయం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి రంగయ్య కింద పడి తలకు తీవ్ర గాయం అయింది. వెంటనే చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలిస్తుండగా మృతి చెందినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. రంగయ్య మృతిపై ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపామని గురువారం ఆర్డీవో సమక్షంలో పోస్టుమూర్టం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

## రిమ్స్ చికిత్స పొందుతూ మృతి



లక్కిరెడ్డిపల్లె,మే 08,ప్రభాతవార్త:

మండలంలోని మద్దిరేవుల పంచాయతీలోని ఈడిగపల్లెకు చెందిన తుమ్మల వెంకటరమణ 32 అనే వ్యక్తి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ ముదవారం మృతి చెందినట్లు బంధువుల తెలిపారు.మృతుడు వెంకటరమణ మంగళవారం రాత్రి ఈడిగపల్లె నుంచి బైకులో లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా ప్రమాదపుశాత్తు బైకు నుంచి కింద పడడంతో తలకు తీవ్రగాయం అయింది వెంటనే 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు తలకు తీవ్రగాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే కడప రిమ్స్క్ తరలించారు.రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతిన భార్య బ్రతుకుదెరువు కోసం కువైట్కు వెల్లిందని మృతుడు ఎలక్ట్రికల్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడని మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఈ మేరకు లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పోడ్టుమార్టన్ నిర్వహించి కేసు నమోదు చేసిట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీగర్నిమిట్ట యల్లమ్మదేవి హుండీ ఆదాయం రూ.1,33,280



కేవి.పల్లె, మే08 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్ట లో వెలసిన శ్రీగర్నిమిట్ట యల్లమ్మ దేవి హుండీ ఆదాయం రూ.1,33,280లు వచ్చినట్లు మదనపల్లె డివిజన్‌ఎండోమెంటు తనికీ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయ ధర్మకర్త మండలి, ఆలయ పూజారులు సమక్షంలో అమ్మవారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణారెడ్డి, సర్పంచి రమణమ్మ, ఉప సర్పంచి వేణుగోపాల్, రవికుమార్, వెంకటరమణారెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది గోరంత.. దోచుకుంది కొండంత



వేంపల్లె, మే 8, ప్రభాతవార్త ః జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చింది గోరంత అని, ప్రజల నుండి దోచుకుంది కొండంత అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఇచ్చినట్లే ఇచ్చి వారి నుండి పన్నులు, ఛార్జిల రూపంలో దోచుకున్నదే ఎక్కువగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలపై ఎనలేని భారం మోపారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

## చినుకు పడితే చిత్తడే

వీరబల్లి, మే08,ప్రభాతవార్త :

మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికే రహదారులన్నీ బురదమయమ య్యాయి. రోడ్లన్నీ గుంతలమయం కావడంతో వర్షపునీటితో పూర్తిగా నిండిపోయి వాహనదారులను ఇబ్బందులను గురి చేస్తున్నాయని





వాహనదారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం వచ్చి ఎన్ని సంవత్సరాలు గడచినా ఇలా రోడ్లు కూడా సరిగా వేయలేక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి రోడ్డు ప్రక్కల కాలువలు తీయిస్తే నీరు నిలువ ఉండకుండా పోతుందని ప్రజలు తెలుపుతున్నారు.

## డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా సమక్షంలో పార్టీలో చేరిన యువకులు



కడప కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త: గత ఐదేళ్ల కాలంలో జగన్ చేసిన అభివృద్ధిని చూసి వైసీపీలో ఉత్సాహంగా చేరుతున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, యువజన ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్‌ల ఆధ్వర్యంలో సోమవారం 60 మంది యువకులు వైసీపీలో చేరారు. అంజాద్‌బాషా యువకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఉమర్, బాల గంగాదర్‌రెడ్డి, దశరథ, వంశీధర్‌రెడ్డి, ఆరీఫ్, జయసింహ, సాయిలు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరిక



కడప కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త: జగన్ పాలనలో గత ఐదేళ్లలో రాష్ట్రంతో పాటు జిల్లా, కడప నగరాన్ని అభివృద్ధి చేశామని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా తెలిపారు. బుధవారం కడప నగరం 49వ డివిజన్ విజయ దుర్గ కాలనీ వైసీపీ నాయకులు గోవింద్ నాగరాజు, 49వ డివిజన్ టీడీపీ నాయకులు పట్టుపోగుల శ్రీనివాసులు వారి అనుచరులు కలిసి డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అంజాద్‌బాషా వైసీపీ కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టుపోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చూసి మేము టీడీపీ నుంచి వైసీపీలో చేరామని తెలిపారు. కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్.అవినాష్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ బాషాను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత గోవిందనాగరాజు, కడప జిల్లా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం

# వైసీపీ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

- కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పిలుపు

గాలివీడు, మే 8(ప్రభాతవార్త):
వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు అంతిమఘడియలు దగ్గర పడ్డాయంటూ రాయచోటి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు గేటు నాలుగు రోడ్ల కూడలి నుంచి బస్టాండు వరకు నిర్వహించిన రోడ్‌షోలో మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లినా కొండంత అభిమానం చూపిస్తూ ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మీ అందరి రుణం తీర్చుకునే అద్భుతమైన క్షణాలు త్వరలోనే రాబోతున్నాయన్నారు. నియోజకవర్గంలోనే అతిపెద్ద మండలమైన గాలివీడు ప్రజలు శ్రీకాంత్‌రెడ్డిని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓటు వేసి గెలిపించినప్పటికీ వెలిగల్లు జలాశయం నుండి మండల ప్రజలకు తాగు, సాగునీటిని అందించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు ఖాళీ బిందెలతో ఎదురొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగల్లు జలాశయం గాలివీడుకు తల భాగం లాంటి వెలిగల్లు జలాశయంలోని ప్రతి నీటిబొట్టును మండల ప్రజలకు తాగు, సాగునీటిని రూపంలో అందజేస్తామని హామీ ఇచ్చారు. వెలిగల్లు జలాశయం కాలువల పనులు పూర్తి చేయకుండా అప్పటి గుత్తేదారు ప్రస్తుత ఎంపీ మిథున్‌రెడ్డి నిధులు స్వాహా చేసి మండల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇకపోతే జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మొత్తం దోచుకుని అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నించిన ప్రతిపక్ష టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో అక్రమ కేసులకు భయపడకుండా జెండా మసిన ప్రతీ కార్యకర్త తలెత్తుకునేలా అండగా ఉంటానన్నారు అనంతరం మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి వారిరువురు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తమ కుటుంబాలపై అభిమానం చూపిస్తూ, తమతో రాజకీయ ప్రయాణం చేస్తున్న అభిమానులు, కార్యకర్తలు మునుపటిలాగే ఈ ఎన్నికల్లో కూడా అధిష్టానం ప్రకటించిన కూటమి అభ్యర్థులైన అసెంబ్లీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి సైకిల్ గుర్తుకు, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# మా జీవితం ప్రజాసేవకే అంకితం నమ్మి ఆశీర్వదించండి

## అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం : సుగవాసి ప్రసాద్ బాబు



వీరబల్లి, మే08,ప్రభాతవార్త :
తమ జీవితం ఎప్పుడూ ప్రజా సేవకే అంకితం అని తాము ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటామని టిడిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు తెలిఎపారు. బుధవారం ఆయన మండలంలోని టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, యర్రపురెడ్డి రెడ్డెప్ప రెడ్డి, సురేంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి,ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమములో భాగంగా వీరబల్లి లోని బోంగావాండ్లపల్లె, గడికోట పంచాయితీలోని వేల్పులమిట్ల, జల్లా వాండ్లపల్లె, పేరయ్యగారిపల్లె, హరిజపవాడ, పెద్దూరు కస్పా, యడబల్లి తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంభం ప్రజా సేవకే అంకితం అని తాయు ఎల్లప్పుడూ ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజల తరపున పోరాడుతూ ఉంటామని తెలిపారు. తమ కుటుంభం పై ఉన్న అభిమానంతో ఆదరిస్తున్న మండల ప్రజలకు నేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాము ఎల్లప్పుడూ రుణ పడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా టిడిపి పార్టీ తరపున పోటీ చేయుచున్న తన అన్న సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుపై అలాగే రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం ( పువ్వు) గుర్తులపై ఓట్లు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమమంలో గడికోట టిడిపి నాయకుడు నాగూర్ రెడ్డి, బాజాపా మండల నాయకుడు జయరాం, జనసైనికులు పాల్గొన్నారు.

### కోటవీధిలో యువనేత ఆధ్వర్యంలో

# ముమ్మరంగా ప్రచారం



బద్వేలు, మే 8 (ప్రభాతవార్త) : ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలోని 1వ వార్డు మిద్దెలవారిపాళెం, 35వ వార్డు కోటవీధిలో యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న ముమ్మర ప్రచారం చేపట్టారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ నియోజకవర్గంలో వైసీపీ చేసిన అరాచకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రధానంగా వైసీపీకి కంచుకోటగా ఉన్న కోటవీధిలో యువనేత రితేష్ ప్రచారం చేపట్టడంతో జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని యువనేత రితేష్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. కోటవీధిలో ఇంటింటికి వెళ్లి బీజేపీ అభ్యర్థి రోశన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బద్వేలులో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని కేవలం నాయకులు సంపాధించుకునేందుకు ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకున్నారని మండిపడ్డారు.రోశన్నచాలా సౌమ్యుడని ఆయన గెలుపు నియోజకవర్గంలో అభివృద్ధి జరగడమే కాకుండా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా బద్వేలుకు వచ్చే అవకాశం ఉందన్నారు.తెలుగుదేశం నాయకులు వెంగళరెడ్డి, బాలిశెట్టి వెంకటేశ్వర్లు, బాలిశెట్టి శ్రీనివాసులు, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, సురేష్, బ్రహ్మం, ముప్వా నరసింహులు, అశోక్ రాజు, సింగసాని గురురాజ, సింగసాని బుజ్జి , కొంకుల రామక్రిష్ణ, బీజేపీ నాయకులు నానబాల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు దద్ధం వెంకటేశ్వర్లు, బసివి రమేష్, మురళి, కొర్రపాటి సురేంద్ర , సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, నాగార్జున, రాగిమాను ప్రతాప్‌కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంచి చేసిన జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

### - ఎమ్మెల్యే కొరముట్ల



చిట్వేలి, మే 8, ప్రభాతవార్త: గ్రామ స్థాయి సచివాలయ పరిపాలనతో, నవరత్నాల పేరుతో అర్హులందరికీ సంక్షేమాన్ని అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను కోరారు. బుధవారం చిట్వేలి మెయిన్ రోడ్డు, మార్గోపల్లి, చాపరోపల్లి, లక్ష్మీపురం, గుడ్లవారిపల్లిలో కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. తమ ప్రభుత్వంలో చేకూరిన సంక్షేమాన్ని వివరిస్తూ తనను ఎంపీ మిథున్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటూరి శ్రీనివాసులురెడ్డి, ఎల్వీ మోహన్‌రెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, రత్నాకర్, కిరణ్‌కుమార్, మల్లిశెట్టి వెంకటరమణ, చిన్నా రాయల్, లింగం లక్ష్మీకర్, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఆనాల సుబ్రమణ్యంరెడ్డి, శివారెడ్డి, చొప్పా రమణారెడ్డి, గుండయ్య, శ్రీను, గులంబాషా, ఎంపీపీ చంద్ర, మాజీ సర్పంచ్ లక్ష్మీకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మే 8, ప్రభాతవార్త:
మాసాపేటలో ఏపీ నూర్ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారి పిలుపు మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రసంగించారు. 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కమలం గుర్తుకు ఓటు వేసి ఎన్డీఏ కూటమి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# పుత్తా కుటుంబం విస్తృత ప్రచారం

కమలాపురం, మే 8, ప్రభాతవార్త: ఎన్నికల ప్రచారంలో భాగంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి సతీమణి చైతన్యరెడ్డి, కీ.శే.జ్యోతిరెడ్డి సతీమణి శివమ్మలు పుత్తా కుమార్తె దివ్యశ్రీ, పుత్తా లక్ష్మిరెడ్డి సతీమణి పుత్తా హరిత, టీడీపీ యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పుత్తా కుటుంబీకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చంద్రబాబు మేనిఫెస్టో వివరించి రాష్ట్రాభివృద్ధికి సీఎం గెలుపు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.
:

## సీకే దిన్నెలో పుత్తాకు ఘన స్వాగతం..



కడప, మే 8, ప్రభాతవార్త:
మండలంలోని సి.కె.దిన్నెలో బుధవారం అశేష జనవాహిని మధ్య భారీ బహిరంగ సభ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కృష్ణచైతన్యరెడ్డికి తెదేపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేసి చంద్రన్న ప్రభుత్వానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు కట్టేవారు కావాలా?

## కొట్టుకు పోయినా పట్టించుకోని వారు కావాలా ?

### చెయ్యేరు నదీ పరివాహక గ్రామాల్లోతెలుగుదేశం అభ్యర్థి



రాజంపేట అర్బన్ , మే 8 ప్రభాతవార్త
22,000 ఎకరాలకు సాగునీరు అందించే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే పట్టించుకోని నేత కావాలా ప్రాజెక్టు కట్టే వారు కావాలా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కోరారు. బుధవారం మండలంలోని చేయరు నది పరివాహక గ్రామాలైన పులపత్తూరు, మందపల్లె, శేషమాంబపురం, చింతలకోన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వరదలు సంభవించి రాజంపేట ప్రాంతానికి జీవనాడిగా ఉన్న అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే కనీసం పనులు ప్రారంభించేందుకు కూడా వైసిపి నేతలు ప్రయత్నించిన పాపాన వైసీపీ పోలేదని విమర్శించారు. రెండేళ్ల పాటు సర్వస్వం కోల్పోయిన బాధితులు గుడారా లలో దీనమైన పరిస్థితిని చవిచూశారని ఇలాంటి పరిస్థితులలో వైసిపికి మరలా ఓటు వేసి అవకాశం ఇస్తారా అని ప్రశ్ని ంచారు. నిరాశ్రయులైన వరద బాధితుల కు కనీసం ఇల్లు కట్టించలేని వైసిపి ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పా లని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్టు పనులు చేపడతామని పార్టీ నేత చంద్రబాబు నాయుడు రాజంపేట సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అన్నమయ్య పరివాహక గ్రామాలలో మూడు కార్లు పంటలు పండేలా తీసుకువస్తామని బాలసుబ్రమణ్యం హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆయన వెంట రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత పోలి సుబ్బారెడ్డి, కొండూరు శరత్ కుమార్ రాజు,కొండా శ్రీనివాసులు,పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు,, డాక్టర్ నవీన్,శివ రాజు, జనసేన నేతలు పోలీసు వెంకటయ్య, శ్రీని వాసులు తదితరులు పాల్గొన్నారు.తుమ్మల అగ్రహారంలో కూచివారిపల్లి మహిళలు, అగ్రహారం మహిళలు, కూచివారిపల్లి తెలుగు దేశం నాయకులు, తుమ్మల అగ్రహారం తెలుగు దేశం నాయకులు, జనసైనికులు ఈవీఎం నమునాతో ఇంటి ంటి ప్రచారం నిర్వహించారు. ఒంటిమిట్ట మండలం ఇబ్రహీంపేటలో సుగవాసి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారానికి వెళితే అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టి హారతులతో ఆహ్వానించారు. అక్కడి ప్రజలను ఉద్దేశించి రాబోవు ఎన్నికల్లో సుగవాసి బాల సుబ్రహ్మణ్యంను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపుని చ్చారు. పెన్నా నగర్ లో సుగవాసి శ్రీని వాసులు ఆధ్వర్యంలో 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.రాజంపేట మున్సిపల్ పరిధిలోని వైయస్ నగర్, రసూల్ నగర్, వినాయక నగర్, నూనెవారిపల్లి రోడ్డు,పార్కు వీధులలో, విస్తృతంగా ప్రచారం చేసిన 159 బూత్ కన్వీనర్ అలిషే ర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. మాజీ స్టేట్ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ గుల్జార్ భాష, రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అబూబకర్ మండెం, కమాల్,బుజ్జి, మస్తానయ్య,చాన్ బాష తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు.

## కామనూరు, నక్కలదిన్నెలో వరద విస్తృత ప్రచారం



ప్రొద్దుటూరు అర్బన్, మే 08, ప్రభాతవార్త:
సూపర్‌సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి సోపానాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన స్వ గ్రామమైన కామనూరు, నక్కలదిన్నె గ్రామాలలో ప్రొద్దుటూరు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన టిడిపి మేనిఫెస్టోలో ఉన్న సూపర్‌సిక్స పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో టిడిపి పాలన వస్తేనే రాష్ట్రంలో గత 5సంవత్సరాలుగా కుంటుపడిన అభివృద్ధి కొనసాగుతుందని వివరించారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, కామనూరు నందు సర్పంచ్ షేక్ షమీమ్, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, వైస్‌సర్పంచ్ నంద్యాల ముకుంద్ శివనాగిరెడ్డి, వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ సూరి, పుష్పరాజు, అశ్విని రెడ్డి, నక్కలదిన్నె నందు బసిరెడ్డి, రమణారెడ్డి, దానియేలు, సుబి ్బరెడ్డి, అశ్విన్‌రెడ్డి, యాకూబ్, పురుషోత్తం, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త శనివారపు శంకర్ రెడ్డి ఆకస్మిక మృతి



ప్రముఖ పారిశ్రామికవేత్త శనివారపు శంకర్ రెడ్డి బుధవారం సాయంత్రం ఆకస్మిక మృతి చెందారు,బంధుమిత్రులు స్నేహితులు సన్నిహితులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన కుమారుడు వెంకట శివారెడ్డి (బాబు) మాట్లాడుతూ మా తండ్రి శనివారం శంకర్ రెడ్డి మరణం మాకు తీరని లోటుని అన్నారు. కడప నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో నేడు మధ్యాహ్నం 3.గంటల మా తండ్రి అంత్యక్రియలు జరుగునట్లు తెలిపారు.

# రాష్ట్రంలో వైసీపీదే అధికారం

## - ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మే 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసీపీ రెండో మారు అధికారంలోకి వస్తుందని రాజంపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి రూరల్ మండలం యండపల్లె గ్రామంలోని స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి నివాసంలో మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వైసీపీదే అధికారమని సీఎం జగన్ సంక్షేమ పథకాల వల్లే ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి సిద్ధారెడ్డి, మండల బీసీనాయకుడు పల్లపు రమేష్, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, దివాన్, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, చంద్రశేఖర్, మాధవరం రమేష్‌రెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, బయన్న, హరినాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నల్లబయన్న, అమర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా పులివెందుల

- చంద్రబాబు ఆరు అందమైన అపద్దాలే సూపర్‌సిక్స్
- కూటమిపై నమ్మకం లేకే మేనిఫెస్టోలో లేని మోదీ ఫోటో
- మూడేళ్లుగా బాధపడ్డా.. కానీ భయపడలేదు
- అపద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్న ఎల్లో మీడియా
- చంద్రబాబు కుట్రలో పావులుగా మారిన షర్మిళ, సునీత
- రాష్టంలో కాంగ్రెస్‌ను రిమోట్‌తో ఆడిస్తున్న చంద్రబాబు
- కొప్పర్తిని శ్రీసిటీకి మించి పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి

\- అభివృద్ధి కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

- ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి



పులివెందుల, మే 8, ప్రభాతవార్త ః
పులివెందుల అంటే అభివృద్ధికి చిరునామా అని, ఢిల్లీకి తెలుగోడి దెబ్బ ఎలా ఉంటుందో చూపించినది పులివెందుల అని, మాపై మీరు చూపిస్తున్న అభిమానానికి మేము ఏమి చేసినా రుణం తీర్చుకోలేమని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పులివెందుల అంటే ఆపర ప్రేమ అని ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని పాతబస్టాండు సమీపంలోని మోర్ సూపర్‌మార్కెట్ వద్ద నుండి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం రోడ్‌షో నిర్వహించారు. బోలేవార్డు మీదుగా వెంకటేశ్వరస్వామి దేవస్థానం వరకు ఆయన ర్యాలీగా వచ్చారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు కరుణాకర్, కడియాల లక్ష్మినారాయణ గజమాలలు, శాలువాలతో ఎంపీ అవినాష్‌రెడ్డిని సత్కరించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ప్రజలను ఉద్దేశించి ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో కూడా ఇచ్చిన హామీలను ఏవీ కూడా నెరవేర్చలేదన్నారు. మళ్లీ తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించాలనిప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎవరూ కూడా చంద్రబాబుట్రాప్‌లో పడవద్దన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు సంవత్సరాలు కోవిడ్ వల్ల ఇబ్బందులు పడ్డా కూడా ఎక్కడా అభివృద్ధిని కుంటు పడనివ్వకుండా ముందుకు వెళ్లారని, ఎప్పుడూ కూడా సీఎం జగన్మఓహన్‌రెడ్డి పులివెందుల అభివృద్ధిపైనే ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. అందుకు నిదర్శనమే గరండాల వంక సుందరీకరణ, రాణితోపు సందరీకరణ, మెడికల్ కళాశాలల ఏర్పాటు, ఆదిత్యబిర్లా, అపాచీ కంపెనీలు ఏర్పాట్లు, రోడ్ల సుందరీకరణ, ఉలిమెళ్ల లేక్ వ్యూ, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేయడం వలన అభివృద్ధికి చిరునామాగా పులివెందులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు మరోసారి అపద్దాల హామీలతో ఒంటరిగా రాలేక కూటమిగా మనపైకి వస్తున్నారని, తిప్పికొట్టాల్సిన అవసరం మనపై ఉందన్నారు. కూటమి పొందు పరిచిన మేనిఫెస్టో ఆ కూటమిలోని పార్టీకి నచ్చక మోడీ ఫోటో వద్దని చెప్పారంటే చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు కాలేనివో అందరికీ అర్థం అవుతోందన్నారు. చంద్రబాబు అమలు చేస్తారని చెబుతున్న సూపర్‌సిక్స్ పథకాలు ఆరు అందమైన అపద్దాలు అని ఎంపీ అవినాష్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో ఎప్పుడైతే ప్రాజెక్టును సందర్శించాడో అప్పటి నుండి వర్షాలు పడకుండా పోయాయన్నారు. వాలంటీర్ల ద్వారా వృద్ధులకు పింఛను పంపిణీ చేస్తోంటే వాటిని అడ్డుకున్నది చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం వల్లనే వృద్ధులు నేడు పింఛను కోసం సచివాలయాల చుట్టూ, బ్యాంకుట చుట్టూ తిరిగి వందల మంది చనిపోతున్నారన్నారు. ఎల్లోమీడియా అడ్డుపెట్టుకుని ప్రజలను అపద్దాలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు కూడా చంద్రబాబునాయుడు ట్రాప్‌లో పడవద్దన్నారు. ఐదు పథకాలకు సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కారని, కానీ చంద్రబాబునాయుడు ఫిర్యాదు చేయడం వల్ల లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారన్నారు. చంద్రబాబునాయుడు ట్రాప్‌లో మా సొంత అక్కలు షర్మిళ, సునీత పడ్డారని, ద్వేషాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు కూడా ఆ ట్రాప్‌లో పడవద్దన్నారు.డిఎస్‌ఆర్ యువసేన అర్కటవేముల డేనియల్ 5వేల కొబ్బరికాయలు కొట్టి ఎంపీ అవినాష్‌రెడ్డికి స్వాగతం పలికారు. వైఎస్‌ఆర్‌సీపీ జేసీఎస్ కన్వీనరు పార్నపల్లె కిషోర్ తన అనుచరులతో కలిసి బైకు ర్యాలీ నిర్వహించారు.